ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శుక్రవారం 3-4-2026 పేజీలు : 7



10

## అంగన్ వాడీ కేంద్రాలలో చిన్నారుల బంగారు భవిష్యత్తు

- పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

# ధరాఘాతం



పెరిగిన గ్యాస్ ధరలు
వినియోగ దారుల ఇబ్బందులు

వరంగల్, ఏప్రిల్ 2 : ఇరాన్-ఇజ్రాయిల్, అమెరికా దేశాల మధ్య జరుగు తున్న యుద్ధ ప్రభావం ప్రజలపై పడుతోంది. నిత్యా వసర వస్తువుల ధరలు పెరిగాయి. టిఫిన్లు సెంటర్లు, హోటళ్ల యజమానులు ధరలు పెంచుతుండగా, గృహ నిర్మాణ రంగంలో కూడా సిమెంట్, ఐరన్, ఇతరత్రా సరుకుల ధరలు పెరుగుతుండడంతో సామాన్య, మ?ధ్య తరగతి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ప్రధానంగా వంట గ్యాస్ కొరత ఏర్పడడం వీటన్నింటికీ కారణంగా మారింది. గృహ అవసరాలకు పలు ఆంక్షలతో ప్రస్తు తానికి గ్యాస్ సరఫరా చేస్తున్నప్పటికీ, కమర్షియల్ అవ సరాలకు గ్యాస్ కొరత తీవ్రంగా ఉంది. యుద్ధం కార ణంగా డొమెస్టిక్ సిలిండర్ ధర 925 నుంచి 985 రూపా యలకు పెంచగా, కమర్షియల్ అవసరాలకు విని యోగించే గ్యాస్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. యుద్ధం మొదలుగాక ముందు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 1930 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 2360 రూపాయలకు పెరిగింది. దీంతో హోటల్, టిఫిన్ సెంటర్లు, టీ, కాఫీ సెంటర్ల నిర్వాహకులు ధరలు పెంచారు. ఆయా రకాల హోటళ్లు, టిఫిన్ సెంటర్లు టిఫిన్ ధరలను 25 రూపాయల నుంచి 60 రూపా యలకు వరకు పెంచగా, మెస్‌లలో ఫుల్ సాదా, చికెన్, మటన్ భోజనాలపై 20 నుంచి 30 రూపాయల వరకు అదనంగా పెంచారు. దీంతో టిఫిన్లు, భోజనాలు చేసే వాళ్లు అదనపు ధరలతో ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ కొరతను ఆసరా చేసుకుని హోటల్, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతు న్నారు. కమర్షియల్ సిలిండర్లు దొరకకపోవడంతో డొమెస్టిక్ సిలిండర్లను సప్లయర్లకు అదనంగా డబ్బులు ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో గ్రామాభివృద్ధి సాధ్యం

మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి.
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కొత్తపెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని, గ్రామాభివృద్ధికి ఇది కీలకమని ఆమె పేర్కొన్నారు.99 రోజుల కార్యాచరణలో ప్రతి అంశం ముఖ్యమని, గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని గ్రామ సమస్యలను ప్రజలే ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు.

మిగతా 7లో...

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) : 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని తరిగొప్పుల మండలంలోని తరిగొప్పుల గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి హాజరయ్యారు.

మిగతా 6లో...

# మొండ్రాయిలో “ప్రజా పాలన” జోరు..!

- ప్రజల చెంతకే పాలన..మొండ్రాయిలో గ్రామ సభ విజయవంతం..
- గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి..
- ఉపసర్పంచ్ గూడా విజయ్ పిలుపు



**సంగెం,ఏప్రిల్02(ప్రజాజ్యోతి):** మండలంలోని మొండ్రాయి గ్రామంలో గురువారం రోజున"ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గూడా స్వరూప ఉపసర్పంచ్ గూడా విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ వై.వి.గణేష్ హాజరై..ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.అనంతరం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సర్పంచ్ ఉప సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి,త్వరితగతిన పరిష్కారం చేయాలని,మొండ్రాయి గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ గూడా విజయ్ మాట్లాడుతూ. .ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ 99 రోజుల ప్రణాళికను గ్రామంలో విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.ప్రతి వీధిలో పారిశుద్ధ్య పనులు,వీధి దీపాల నిర్వహణ డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రజల నుండి అందుతున్న వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ,అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సునీత,ఏఈ అభిరామ్,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,అధికారులు,గ్రామ పెద్దలు,మహిళా సంఘాల నాయకులు,అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు,యువత,తదితరులు పాల్గొన్నారు

## చెన్నారావుపేటలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

### అభివృద్ధి పథంలో గ్రామాన్ని తీర్చిదిద్దుతాం : సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి




**చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)** చెన్నారావుపేట గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభను అత్యంత ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామాభివృద్ధి భవిష్యత్తు ప్రణాళికలపై కీలక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో నియోజకవర్గంతో పాటు చెన్నారావుపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను సేకరించారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు.వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను సభలో ప్రదర్శించి ప్రజల నుంచి అభ్యంతరాలు సూచనలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.బాలకృష్ణ, తాసిల్దార్ అబీద్ అలీ, పిహెచ్‌సీ వైద్యాధికారి సరోజ, విద్యుత్ శాఖ ఏఈ వి.సంపత్, గ్రామపంచాయతీ కార్యదర్శి బత్తుల నర్సయ్య, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రామలింగేశ్వరుని కల్యాణోత్సవం

### కనువిందు చేసిన సీపీఎం మేకపోతుల ప్రభ బండి



**చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)**
మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. గ్రామంలో ఏటా నిర్వహించే సంప్రదాయంలో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన ప్రభల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా సీపీఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేకపోతుల ప్రభ బండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.జీడిగడ్డ తండా నుండి ఆలయం వరకు సాగిన ఈ ప్రభ బండి ఊరేగింపులో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాల నడుమ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. భక్తి పాటలు ఆటపాటలతో ఊరేగింపు కోలాహలంగా సాగింది. అనంతరం ఆలయం చుట్టూ ప్రభ బండిని తిరుగుతూ భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఈ సందర్భంగా నాయకులు స్వామివారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్, ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్,పార్టీ నాయకులు కుక్కల అశోక్, భూక్య కిషన్, భూక్య ఊమ్లా, లచ్చ నాయక్, భూక్య బానే, మడ్డి కుమారి, గొల్లపల్లి రాజ్ కుమార్, కుక్కల రాజు, కసరబోయిన కట్టయ్య, గుడిగంటి మొగిలి, భూంబత్తుల కట్టయ్య, భూక్య రఘు, వీరన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనతోనే పేదల సంక్షేమం

### సర్పంచ్ మహబూబ్ సింగ్ రాథోడ్




**చెన్నారావుపేట ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి)**
ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని చెరువుకొమ్ము తండా సర్పంచ్ మహబూబ్ సింగ్ రాథోడ్ కొనియాడారు. గురువారం చెన్నారావుపేట మండలం, చెరువుకొమ్ము తండా గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా గ్రామీణ పేదలకు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత పాలకులు విస్మరించిన పథకాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500లకే గ్యాస్ సిలిండర్ సన్న బియ్యం సరఫరా సన్నవడ్లకు బోనస్ ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ కుటుంబ భీమా వంటి పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని వివరించారు. గ్రామసభలో భాగంగా ప్రజల నుండి తాగునీరు రహదారులు పారిశుధ్యం వీధిలైట్ల సమస్యలను సర్పంచ్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిధిలోని ప్రతి సమస్యను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొర్ర మోహన్, స్పెషల్ ఆఫీసర్ ఒరుగంటి కట్టయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి, పాఠశాల హెచ్ఎం వెంకన్న, వార్డు సభ్యులు రవి, స్వామి, అంగన్‌వాడీ టీచర్లు రాణి, మంజుల, ఆశా వర్కర్ సునీతతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుకలు



**పర్వతగిరి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**
స్వాతంత్ర్య సమరయోధుడు, బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గౌడ సంఘం సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యం కోసం వీరోచిత పోరాటం చేసి గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన మహానాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆయన త్యాగాలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. దేశవ్యాప్తంగా ఆయన విగ్రహాలను ప్రతిష్టించి, ఆయన ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పట్టాపురం బిక్షపతి గౌడ్, ఉపాధ్యక్షులు బండి రాజు గౌడ్,కుల పెద్దలు పట్టాపురం ఎల్ల గౌడ్, రంగు సమ్మయ్య గౌడ్, పట్టాపురం దేవేందర్ గౌడ్, పల్లె ప్రకాష్ గౌడ్, పట్టాపురం రమేష్ గౌడ్, మూడెం రమేష్, మందపురం ప్రభాకర్ గౌడ్, పల్లె ఎల్ల గౌడ్, మధ్యల రాజు గౌడ్, మందాపురం బిక్షపతి గౌడ్, రంగు కుమారస్వామి గౌడ్, పట్టాపురం రాజు గౌడ్, అశోక్ గౌడ్, సునీల్ గౌడ్, అనిల్ గౌడ్, శ్రీధర్ గౌడ్, ముంజాల సమ్మయ్య గౌడ్, పట్టాపురం కుమారస్వామి గౌడ్, పట్టాపురం సాయిలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిటికీ తీసుకురావడానికి కోసమే

## గ్రామ పాలన ప్రతి ప్రణాళిక లక్ష్యం : గారే సహేంద్ర బిక్షపతి

**రాయపర్తి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, నేడు (ఏప్రిల్ 2, 2026) రాయపర్తి రైతు వేదికలో గ్రామ సభ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల తహసీల్దార్ శ్రీనివాస్ , డి సి ఎస్ ఓ సంధ్యారాణి పాల్గొని ?సభను రాష్ట్ర గీతంతో (జయ జయహే తెలంగాణ) తో ప్రారంభించి, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం మరియు కొత్త సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన పథకాల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి మాట్లాడుతూ రైతు భరోసా పెట్టుబడి సాయం మరియు సాగు సౌకర్యాలపై ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం మరియు నిర్మాణ దశల వారీ సాయంపై అవగాహన కల్పించారు. గృహజ్యోతి: 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం గురించి, బిల్లుల రాయితీ గురించి ప్రజలకు వివరించారు. ఇతర పథకాలు: రూ.500 కే గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి (ఉచిత ఆర్టీసీ ప్రయాణం), చేయూత పింఛన్ల పెంపు వంటి అంశాలను వివరించారు. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు మరియు ఇతర వ్యక్తిగత సమస్యల కోసం ప్రజల నుంచి



దరఖాస్తులను స్వీకరించారు. 99 రోజుల డెడ్‌లైన్: ప్రజాపాలనలో భాగంగా అందిన వినతులను 99 రోజుల ప్రణాళికలో ప్రాధాన్యత క్రమంలో అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల మెరుగుదలపై స్థానిక అధికారులతో చర్చలు జరిపారు. మొత్తంగా, ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకే తీసుకువెళ్లడం మరియు క్షేత్రస్థాయిలో సమస్యలను వేగంగా పరిష్కరించడమే నేటి గ్రామ సభ ప్రధాన ఎజెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ క్రిష్ణ రెడ్డి ఉపసర్పంచ్ మచ్చ రమేష్ పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్ పి హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ విద్యుత్ శాఖ ఏఈ వార్డు సభ్యులు గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## ఉప్పరపల్లిలో కన్నులపండువగా శివపార్వతుల కల్యాణం

**- భక్తిశ్రద్ధలతో ప్రభబండ్ల విన్యాసాలు - ఘనంగా మహా అన్నదానం**

**- 106 మంది దాతల సహకారంతో రూ. 1,21,052 నగదు 4.75 క్వింటాళ్ల బియ్యం సేకరణ**

**చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం రాత్రి వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ నిర్మాణానికి పూర్వం స్థలాన్ని దానం చేసిన దివంగత కొత్వాల రామచందర్ రావు జ్ఞాపకార్థం, ఆయన భార్య కుమార్తెలను గ్రామ ఆలయ కమిటీ పెద్దలు సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రభబండ్ల విన్యాసాలు సాంస్కృతిక నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వట్టే రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప్పరపల్లి ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం గ్రూపులోని 106 మంది దాతల సహకారంతో రూ. 1,21,052 నగదు, 4.75 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించి మహా అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినట్లు తెలిపారు. విరాళాల సేకరణలో కీలక పాత్ర పోషించిన గ్రూప్ అడ్మిన్ ఫౌండర్ పులి దేవేందర్



ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్ క్రియేటర్ ప్రభుత్వ ఉపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. అన్ని దానాలకంటే అన్నదానం మిన్న అని పుట్టిన ఊరి రుణం తీర్చుకునే భాగ్యం దాతలకు దక్కిందని కొనియాడారు. ఓపిక సహనంతో ముందుకు సాగితే విజయం సాధ్యమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ పోలాటి గణపతి రెడ్డి, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ సిబ్బంది, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు జిల్లా ఎస్పీని ఆహ్వానించిన బాదం ప్రవీణ్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులతో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ గురువారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ను కలిసి అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అంబేద్కర్ జయంతి పోస్టర్ ను ఆవిష్కరించారు. కమిటి తరపున జిల్లా ఎస్పీని ఏప్రిల్ 14 సాయంత్రం 4 గంటలకు ఏటూరునాగారం వై జంక్షన్ లో నిర్వహించనున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందజేశారు. జిల్లా ఎస్పీ కమిటి సభ్యులతో మాట్లాడుతూ..డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించడానికి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం,విద్యా ప్రాధాన్యత వంటి బిఆర్ అంబేద్కర్ ఆదర్శాలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఉందని తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల పంపిణీ, ప్రసంగాలు తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 14,15,16 తేదీల్లో వివిధ కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చిలువేరు అన్నమయ్య,కార్యదర్శి ఎంపెల్లి శంకర్,కోశాధికారి పరికి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు పోలీసుల అవగాహన**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):**

వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మట్వాడ పోలీసులు జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో గురువారం ఉదయం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని, చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా డయల్ 100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల మాట వినాలని, ముఖ్యంగా ఆడపిల్లలు అపరిచితులతో చాటింగ్ చేయకూడదని, సాధ్యమైనంత వరకు సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేయాలని తెలియజేశారు. జాగృతి పోలీస్ కళా బృందం సామాజిక సమస్యలపై ప్రదర్శించిన పాటలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. అనంతరం విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేందర్, సైబర్ క్రైమ్ టీం సిబ్బంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, హోమ్ గార్డులు శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి మరియు సుమారు 150 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## పేదల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**ఖానాపురం/ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఖానాపురం మండలం బుధరావుపేటలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. గ్రామంలో 47 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వివిధ దశలో ఉన్నాయని, అదేవిధంగా 244 కొత్త రేషన్ కార్డులు అందించామని తెలిపారు. గతంలో 2014కి ముందు కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు బుధవాపేట గ్రామంలో 13 ఎకరాల ప్రైవేటు భూమి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసి ఇండ్ల స్థలం లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలోనే నూతన ఇల్లు నిర్మాణం జరుపుకోవడం సంతోషకరమన్నారు. త్వరలో నూతన పింఛన్లు కూడా మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం నడుస్తున్న పథకాలు అన్ని దాదాపు గత కాంగ్రెస్ హయాంలో అమలు చేసినవే అని, ఆనాడు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభాధ్యక్షురాలు బుధరావుపేట సర్పంచ్ పైసరు రాణి గోవర్ధన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమా రాణి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, జిల్లా మైనార్టీ అధికారి రమేష్, డిఎంహెచ్ఓ సాంబశివరావు,తహశీల్దార్ రమేష్ తదితరులున్నారు.

# ప్రజాపాలన సభలో “మొండ్రాయి మండలం”నినాదం..!

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**-మొండ్రాయిని మండల కేంద్రంగా ప్రకటించాలనీ అడిషనల్ కలెక్టర్‌కు గ్రామస్థుల వినతి**

**-మొండ్రాయి మండలం కోసం ఒక్కటైన అన్ని రాజకీయ పార్టీలు**



**సంగెం,ఏప్రిల్02(ప్రజాజ్యోతి):** మొండ్రాయి గ్రామాన్ని తక్షణమే మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గ్రామ అన్ని పార్టీల నాయకులు గళమెత్తారు.గురువారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక”గ్రామ సభ మొండ్రాయిలో నిర్వహించబడింది.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..మొండ్రాయి గ్రామానికి అన్ని అర్హతలు ఉన్నాయని,దీనిని మండల కేంద్రంగా ప్రకటించాలనే ఏకైక ఎజెండాతో గ్రామ సభలో తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు.గత అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మొండ్రాయిని మండలంగా మారుస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని గుర్తు చేశారు.ఎమ్మెల్యే తన మాటను నిలబెట్టుకుని,ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి మొండ్రాయి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని కోరారు.గ్రామ పంచాయతీ పాలక వర్గం,ఉపసర్పంచ్ గూడా విజయ్ అన్ని రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాల ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి అడిషనల్ కలెక్టర్‌కు సమస్యను వివరించారు.భౌగోళికంగా,జనాభా పరంగా మొండ్రాయి మండల కేంద్రానికి అన్ని విధాలా అనుకూలమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా మండలంలో విస్తృతంగా గ్రామ సభలు



**పర్వతగిరి, మార్చి 02 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలంలోని అన్ని 33 గ్రామపంచాయతీలలో 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా ఒకే రోజు గ్రామ సభలను ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామ సభలు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించబడటం విశేషం. గ్రామ సభల్లో ప్రధానంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, నిధుల వినియోగం, జరుగుతున్న పనుల పురోగతి, కొత్త పనుల ప్రణాళికపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, శుభ్రత వంటి మౌలిక వసతుల అభివృద్ధి అంశాలు ప్రాధాన్యత పొందాయి. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. పింఛన్లు, రేషన్, హౌసింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, విద్య, ఆరోగ్య సేవలపై ప్రజలకు వివరాలు అందించారు. అర్హులైన వారికి పథకాల ప్రయోజనాలు అందుతున్నాయా లేదా అన్నదానిపై కూడా సమీక్ష నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్ ఆలస్యాలు, నీటి కొరత, రహదారి సమస్యలు, ఉపాధి అవకాశాల కొరత వంటి అంశాలను ప్రస్తావించారు. అధికారులు ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలకు వెంటనే పంపించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాల్లో పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామ సభలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి గ్రామస్థుడు పాల్గొనాలని సూచించారు. సర్పంచ్‌లు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారం అవసరమని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సభల ద్వారా సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజల దగ్గరకు చేరువ కావడమే కాకుండా, గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులకు మరింత వేగం అందుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**గ్రామ సర్పంచ్ సంధ్య మహేందర్**

**ఖాదర్ పేటలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ**



**చెన్నారావుపేట ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండలంలోనీ ఖాదర్ పేట గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి భవిష్యత్తు ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య మహేందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన చివరి లబ్ధిదారు వరకు చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పచ్చదనాన్ని కాపాడాలని కోరారు. మెరుగైన వైద్య సేవలు నిరంతర విద్యుత్ సరఫరా మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా గ్రామ పంచాయతీ పని చేస్తోందని ఆమె వివరించారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు.. అనారోగ్యంతో బాధపడుతున్న పెంతల రమకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కును సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఆపద కాలంలో పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, అధికారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అంగన్ వాడీ టీచర్లు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)** ములుగు జిల్లా కేంద్రంలో టిన్జీఓస్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (టిఎన్జీఓస్ అనుబంధం) ములుగు జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత ఆధ్వర్యంలో గురువారం అంగన్ వాడీ టీచర్లు పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్త్రీ శిశు సంక్షేమ శాఖకు మంత్రి సీతక్క ఉండడం,అంగన్ వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు పెరుగుతున్న వేసవి ఎండల దృష్ట్యా ఒంటి పూట అంగన్ వాడీ కేంద్రాలు నడిచేలా జిఓ జారీ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా మే నెలలో తీవ్రమైన ఎండల మండేలా ఉంటాయని మే నెలలో అంగన్ వాడీ లాభోక్తులకు టేక్ హోం రేషన్ (టిహెచ్ఆర్)ఇచ్చేవిధంగా జిఓ తీసుకురావడం చాలా ఆనందంగా ఉందని,మంత్రి సీతక్క టిహెచ్ఆర్ జిఓ తీసుకువచ్చినందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత తోపాటు జిల్లా జిల్లా కోశాధికారి పుట్ట దేవిక,ఉపాధ్యక్షురాలు కాంతాల మంజుల,జిల్లా కమిటీ సభ్యులు సుభద్ర, వనజ,రాజ్యలక్ష్మి,ఉమ,లక్ష్మి కాంత,సంధ్యారాణి,సరోజ,భాగ్య, వరలక్ష్మి,మాధవి, కవిత పాల్గొన్నారు.

# వాగ్దేవి ఇన్స్టిట్యూట్‌లో ‘ఫార్మాకాన్-2026’ జాతీయ సదస్సు ఘనంగా ముగింపు

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):**



వాగ్దేవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ‘ఫార్మాకాన్--2026’ గురువారం ఘనంగా ముగిసింది. ఫార్మాస్యూటికల్ రంగంలో పరిశోధన, అభివృద్ధి, నవీన ఆవిష్కరణలపై విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణులకు ఈ సదస్సు సమగ్ర విజ్ఞాన వేదికగా నిలిచింది. సదస్సు రెండో రోజు ప్రముఖ నిపుణులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. సీడీఎస్సీఓ డ్రగ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ జి. శ్రీధర్ మందుల నాణ్యత నియంత్రణ, నియంత్రణ విధానాలు, పరిశ్రమలో పాటించాల్సిన ప్రమాణాలపై వివరించారు. సిఎస్ఐఆర్ సీనియర్ సైంటిస్ట్ జె. కోటేష్ కుమార్ నూతన శాస్త్రీయ పరిశోధనలు, ఔషధ రంగంలో తాజా పోకడలపై ప్రసంగించారు. నైపర్ ప్రొఫెసర్ డాక్టర్ జి. చంద్రయ్య ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో భవిష్యత్తు అవకాశాలు, సవాళ్లపై విద్యార్థులను ఉత్తేజపరిచారు. వారి ప్రసంగాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. సదస్సు సందర్భంగా మొదటి రోజు నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వాగ్దేవి కళాశాలల డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్. వాణీదేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. స్వప్న రెడ్డి, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. సిరిష చేతుల మీదుగా విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సత్కారం విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించింది. సదస్సు ముగింపు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి సభికులను మెప్పించారు. మొత్తంగా ‘ఫార్మాకాన్--2026’ సదస్సు విద్యార్థులకు పరిశ్రమ నిపుణులతో ప్రత్యక్షంగా సంభాషించే అవకాశం కల్పించడంతో పాటు, వారి భవిష్యత్తు కెరీర్‌కు దిశానిర్దేశం చేసే వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంస్థ యాజమాన్యం, అధ్యాపక వర్గం, విద్యార్థులను పలువురు అభినందించారు.

# అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి..

**-ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి**

**-10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్**



**నర్సంపేట మార్చి 2 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా 10 వార్డు సభ పోచమ్మ ఆలయం దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు వార్డు అభివృద్ధినీ,నేరుగా ప్రజల వద్దకు చేర్చేందుకు అదే విధంగా ప్రజా సమస్యలు నేరుగా అధికారులకు తెలుపుటకు సమస్యల పరిష్కారానికి ఈ వార్డు సభ ఉపయోగ పడుతుందని అన్నారు, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ప్రజలు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని అన్నారు, వార్డుల్లో నెలకొన్న డ్రైనేజ్ మట్టి రోడ్ల, మంచినీటి సరఫరా,విద్యుత్ దీపాలు,పరిసరాల పరిశుభ్రత వంటి మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు తెలియజేశారు.వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. వార్డు అభివృద్ధికి వార్డు ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే వార్డు అభివృద్ధి , పరిశుభ్రంగా ఉంటుంది అని అన్నారు.వార్డులో చెట్లను పెంచాలని,అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని అన్నారు.10 వార్డుకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు. అనంతరం వార్డు ప్రజలతో పలు సమస్యలపై చర్చించి.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్, డిఎల్ పి ఓ రాజీవ్ కుమార్, వార్డు ఆఫీసర్ మహమ్మద్ రహీం పాషా, పల్లె దవాఖాన డాక్టర్ భావన, విద్యుత్ లైన్ మెన్ రాజు,ఆర్ పి సువర్ణ, బీసీ హాస్టల్ వార్డెన్ భాస్కర్,వార్డు సభ్యులు కొలువుల వెంకట్, అరెపెల్లి బాబు, లక్క రాజు, ఆవుల శ్రీకాంత్, పున్నం రాజు, ఎడెల్లి అశోక్, మామిడాల సదాలక్ష్మి, ఉదయగిరి నాగమణి, సరిత వార్డు ప్రజలు పాల్గొన్నారు

# సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

**ఇల్లందలో ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు**



**వర్ధన్నపేట ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి.**
రాచరికపు వ్యవస్థ నీడలో జమిందార్లు,జాగీర్దారుల అరాచకాలను సహించలేక... మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని సామాన్య ప్రజల హక్కులను కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే మేరుగు రాజు అన్నారు. గురువారం బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం ఇల్లంద గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు, కల్లు గీతా కార్మిక సంఘం వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూరయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే మెరుగు రాజు హాజరై గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు సట్ల సూరయ్య గౌడ్, పోశాల వెంకన్న గౌడ్, గౌడ సంఘం సభ్యులతో కలిసి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన విరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు.గెరిల్లా పోరాటంతో గోల్కొండ కోటను జయించిన వీరుడు పాపన్నగౌడ్ అని, బహుజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పాపన్నగౌడ్ ఆదర్శప్రాయుడని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మడ్డి రాజయ్య గౌడ్, సట్ల నరసింహులు గౌడ్, సట్ల లక్ష్మీనారాయణ గౌడ్, సమ్మెట యాకయ్య గౌడ్, పెద్దగోని కవి రాజు గౌడ్, సట్ల సుభాష్ గౌడ్, సట్ల సాయిలు గౌడ్, సమ్మట వెంకటేశ్వర్లు గౌడ్, సమ్మెట శ్రీరాములు గౌడ్,బాలగాని రాజు గౌడ్,బత్తిని రాజ బాబు గౌడ్,సట్ల అనిల్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో స్నానపు సదుపాయాల పునరుద్ధరణ.. స్థానికుల హర్షం




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 37వ డివిజన్ పడమరకోట ఎస్సీ కాలనీలో ఉన్న స్మశాన వాటికలో స్నానపు సదుపాయాలు దయనీయ స్థితిలో ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు స్నానం చేయడానికి అనుకూల పరిస్థితులు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని పరిశీలించిన స్థానిక బీజేపీ నాయకుడు కందిమల్ల మహేష్ స్వయంగా ముందుకొచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. తన సొంత ఖర్చులతో స్నాన గదులను పునరుద్ధరించడంతో పాటు కరెంట్ మోటార్, పైప్ లైన్లు, స్టార్టర్ మరియు 1000 లీటర్ల నీటి ట్యాంక్ ఏర్పాటు చేశారు. మృతదేహాలను ఖననం చేసిన అనంతరం ప్రజలు సులభంగా స్నానం చేయగలిగే విధంగా అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ, ఇలాంటి సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించిన కందిమల్ల మహేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది భావోద్వేగానికి లోనవుతూ ఆయన సేవలను ప్రశంసించారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాలు అందక ప్రజల అవస్థలు

**ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం**

**కార్పొరేటర్ మరుపల్ల రవి**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సీఆర్‌సీ భవన్‌లో నిర్వహించిన వార్డు సభలో ఆయన మాట్లాడారు. డివిజన్‌లో అనేక మంది ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అధికారులు పరిశీలించి వివరాలను కంప్యూటర్లో నమోదు చేసి ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు ప్రొసీడింగ్స్ ఇవ్వలేదని ఆయన తెలిపారు. అలాగే జీరో కరెంట్ బిల్లు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హుల్లో చాలామందికి ఇప్పటికీ బిల్లు మంజూరు కాలేదని అన్నారు. దీంతో అర్హులైన ప్రజలు మహానగర పాలక సంస్థ కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని, "సైట్ ఓపెన్ కావడం లేదు" అనే కారణంతో అధికారులు ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా అర్హులైన వారికి ఆసరా పింఛన్లు అందడం లేదని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఇటీవల తుఫాన్ కారణంగా డివిజన్‌లోని డీకే నగర్, కుమ్మరివాడ ప్రాంతాలు మునిగిపోవడంతో ప్రతి కుటుంబానికి రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించినప్పటికీ, కొందరికి మాత్రమే అందిందని, 26 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని తెలిపారు. దీంతో వారు ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని వార్డు సభ ద్వారా వినతి పత్రాలను వార్డ్ ఆఫీసర్ ప్రవీణ్, సూపర్వైజర్ పి. అశోక్‌లకు కార్పొరేటర్ మరుపల్ల రవి అందజేశారు.

# ఉమెత్ బాబాను కలిసిన వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):**



నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ గురువారం ఉర్సు దర్గా పీఠాధిపతి ఉమెత్ బాబాను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి జరిగిన ఈ భేటీలో పలు సామాజిక, రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎండి అజీమ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడిగా, అలాగే మైనార్టీ నాయకుడిగా వివిధ హోదాల్లో సేవలు అందిస్తున్నానని తెలిపారు. దివ్యాంగులు మరియు మైనార్టీల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని చెప్పారు. అలాగే తన స్వంత 24వ డివిజన్‌లో కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 24వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేయనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. డివిజన్‌లో సుమారు 4 వేల మైనార్టీ ఓట్లు ఉన్న నేపథ్యంలో తమకు మద్దతు ఇవ్వాలని ఉమెత్ బాబాను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి మద్దతు తెలుపుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. డివిజన్ ప్రజలు తన సేవలను గుర్తించి గెలిపించాలని కోరుతూ, జిల్లాలో దివ్యాంగుల ఓటు బ్యాంకును గుర్తించి అన్ని రాజకీయ పార్టీలు వారికి తగిన రాజకీయ అవకాశాలు కల్పించాలని అజీమ్ విజ్ఞప్తి చేశారు. "దివ్యాంగుల ఓటు కూడా సాధారణ ఓటు లాగే సమాన ప్రాధాన్యం కలిగిందే" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బైల గోపి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారి మహేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బండి చక్రపాణి, నాయకులు ఆడెపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**
99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని తరిగొప్పుల మండలంలోని తరిగొప్పుల గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం – ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే వివిధ పథకాల లబ్ధిదారులు ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను తెలియజేస్తూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు




తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోసిన్, మండల ప్రత్యేక అధికారి రాణా ప్రతాప్, గ్రామ సర్పంచ్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నంబర్ల కోసం "ఇంటింటికీ" ప్రదక్షిణలు..

**అయినా కనికరించని కార్యదర్శి..!**

**-నెలల తరబడి ఎదురుచూస్తున్న గాంధీనగర్ గ్రామస్తులు**

**-కార్యదర్శి నిర్లక్ష్యం పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసే యోచన..**

**సంగెం,ఏప్రిల్02(ప్రజాజ్యోతి):**
సొంత ఇంటి కల నెరవేర్చుకుని,ప్రభుత్వం నుండి ఇంటి నంబర్లు పొందేందుకు గాంధీనగర్ గ్రామ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.పంచాయితీ కార్యాలయానికి వెళ్తే కార్యదర్శి అందుబాటులో ఉండకపోవడం,ఒకవేళ ఉన్నా రకరకాల సాకులు చెబుతూ కాలయాపన చేస్తుండటంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ప్రజల ఆవేదన:**

**అందని కనీస హక్కు:**

కొత్తగా ఇల్లు నిర్మించుకున్న వారు,విద్యుత్ కనెక్షన్,తాగునీటి సౌకర్యం లేదా బ్యాంక్ లోన్ల కోసం ఇంటి నంబర్ తప్పనిసరి.అయితే,కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉంటున్నాయి.

**చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ఫలితం లేదు:**

పనులన్నీ వదులుకుని కార్యాలయానికి వస్తే,"రేపు రా..మాపు రా.."అంటూ కార్యదర్శి తిప్పించుకుంటున్నారని,ఇది సామాన్యుల పట్ల ఆమెకు ఉన్న బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని గ్రామస్తులు మండిపడుతున్నారు.




**అధికారులు స్పందించాలి:**

ఇంటి నంబర్ల జారీలో జరుగుతున్న ఈ జాప్యం వల్ల ప్రజలు ప్రభుత్వ పథకాలకు కూడా దూరమవుతున్నారు.ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని,గాంధీనగర్ పంచాయితీ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఇంటి నంబర్ల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని,విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శి పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు యువత డిమాండ్ చేస్తున్నారు

## మహా అన్నదాన కార్యక్రమంలో డిసిపి

**జనగామలో హనుమాన్ జయంతి సందర్భంగా మహా అన్నదానం**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**
జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు వాస్తు గణపతి దేవాలయం వద్ద గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాలాజీ స్వీట్ హౌస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ ఐ.పి.ఎస్ నితిన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదంగా అన్నదానం అందించారు.ఈకార్యక్రమంలో ప్రదీప్, హనుమాన్,



నాగరాజు, శ్రీకాంత్, శివుడు, నవీన్, సంతోషిని, స్వాతి తదితర హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరామ్ జై జై సీతారామ. జై హనుమాన్ అంటూ భగవంతుడు నామస్మరణతో ఆలయ ప్రాంగణంలో మారుమోగడం జరిగింది.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సంఘ సంస్కరణల కోసం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై డీసీపీ రాజా మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివిధ కుల సంఘాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అలాగే 14వ తేదీన బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లు సమాజ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వారి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జయంతి రోజున వారి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించడం, శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, ఆర్డీఓ గోపీరాం, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కుల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.


## బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సంఘ సంస్కరణల కోసం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి వేడుకలకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై డీసీపీ రాజా మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివిధ కుల సంఘాల ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అలాగే 14వ తేదీన బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లు సమాజ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వారి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జయంతి రోజున వారి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించడం, శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమ అధికారి విక్రమ్, ఆర్డీఓ గోపీరాం, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కుల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో నిబద్ధత, పారదర్శకతకు ప్రాధాన్యం

**- ట్రైనీ గ్రూప్-1 అధికారులతో సమావేశం - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 ( ప్రజాజ్యోతి) :** ప్రజా సేవలో నిబద్ధత, పారదర్శకతే ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ట్రైనీ గ్రూప్-1 అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రైనీ అధికారులు అందరూ తమ విధుల్లో నిబద్ధతతో పని చేయాలని సూచించారు. సమావేశంలో ముఖ్యంగా ట్రైనీ అధికారులు నేర్చుకున్న పలు అంశాలపై చర్చించారు. అధికారులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిజాయితీతో పని చేయాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే జీవితంలో ఇంతటితో ఆగిపోకుండా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రధానంగా కృత్రిమ మేధ, డిజిటల్ సాధనాల వినియోగంతో పనితీరును సులభతరం చేయాలని సూచించారు. కార్యాలయాల్లో పారదర్శక విధానాలు అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలని తెలిపారు. అధికారుల ప్రవర్తనలో నిజాయితీ, సమగ్రత ఉండాలని, సరైన నిర్ణయాలపై నిలబడాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమాజానికి మంచి సేవలు అందిస్తూ, తమ జీవన ప్రగతిలో అభివృద్ధి చెందాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షలోమ్ మాట్లాడుతూ డిజిటల్ సాధనాల ద్వారా పనితీరును వేగవంతం చేయాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ వసంత, అడిషనల్ డీఆర్డీఓ నూరుద్దీన్, డీపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను-ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**-18 వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం**



**నర్సంపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పరిపాలనలో పారదర్శకతను పెంచడానికి సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" అనే 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా 18వ వార్డులో నిర్వహించబడిన వార్డు సభలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల మేరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేసుకుంటూ ముందుకు వెళ్లడం జరుగుతుంది అని అన్నారు.మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,ప్రతి కుటుంబానికి 500 కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం,మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేకమైన అంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడం జరుగుతుందని అన్నారు.బిఆర్ఎస్ పాలనలో ఎన్నో ఏళ్ల నుండి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్న నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి వారికి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుంది అని ప్రజాపాలన అంటే ఇలా ఉండాలని అన్నారు.మాజీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేత నర్సంపేట అభివృద్ధి కుంటుపడగా శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసం అనేక నిధులు తీసుకొని వచ్చి పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో భాగంగానే పట్టణ రూపురేఖలు మార్చేలా రోడ్లు,డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతూ ఇతర ప్రజా సౌకర్యాల మెరుగుదలకు వారు నిరంతరం కృషి చేయడం జరుగుతుంది అని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సొంత ఇల్లు లేని వారికి గృహ నిర్మాణానికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రతి ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని వారి కల నెరవేర్చడమే ప్రజా పాలన లక్ష్యం అని అన్నారు. శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి18వ వార్డులో మెరుగైన సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్ వివిధ రకాల అభివృద్ధి పనులను అతి త్వరలోనే ప్రారంభిస్తానని వారు మాట ఇవ్వడం జరిగిందని..శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో 18వ వార్డు ప్రజలకు ఎల్లవేళలా తాను అండగా ఉండి వారికి అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని సభా ముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్,స్థానిక కౌన్సిలర్,వార్డు ముఖ్యులు బిట్ల మనోహర్,మున్సిపల్ అధికారులు,ఆర్పీలు,మహిళా సంఘ సభ్యులు,వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాపాక ప్రశాంత్

**రాయపర్తి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మైదునిస-యాకుబ్ కుమార్తె ఫౌజియా - రషీద్ వివాహ వేడుకలో గురువారం గ్రామ సర్పంచ్ తనయుడు రాపాక ప్రశాంత్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు బహుమతిగా అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**



జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాల యంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హను మంతుడికి చందనంతో అలంకరణ చేసి, అనంతరం తమలపాకుల మాలను ధరింపజేసి ప్రత్యేకంగా అలంకరించారు. పూలతో అర్చనలు నిర్వహించి, హనుమంతుడికి పండ్లు, కొబ్బరికాయలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం నైవేద్య ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను అయ్యగారు గంగు సాంబమూర్తి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో గ్రామాభివృద్ధి సాధ్యం

**మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు**



**వర్ధన్నపేట ఏప్రిల్ 2, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కొత్తపెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని, గ్రామాభివృద్ధికి ఇది కీలకమని ఆమె పేర్కొన్నారు.99 రోజుల కార్యాచరణలో ప్రతి అంశం ముఖ్యమని, గ్రామ సభలను సద్వినియోగం చేసుకుని గ్రామ సమస్యలను ప్రజలే ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించిన ఎమ్మెల్యే, టీఎస్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం, వడ్డీ రహిత రుణాలు, ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా పథకాల ద్వారా పెట్టుబడి సహాయం, బీమా రక్షణ కల్పిస్తున్నామని వివరించారు.పంటల సాగులో సహజ పద్ధతులను ప్రోత్సహిస్తూ ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించి బాలల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రత్యేక పోషకాహార పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు, పెన్షన్లు, సహాయక పరికరాలు అందిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.తాగునీటి సమస్యల పరిష్కారానికి మిషన్ భగీరథ, సాగునీటి కోసం మిషన్ కాకతీయ వంటి ప్రాజెక్టులు కీలకంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే నాగరాజు వెల్లడించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని, గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే అవార్డులను సాధించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సిద్ధమైన ఆవుపేడ, గోవుమూత్రం, వేపాకులు వంటి ఆర్గానిక్ పద్ధతులను వినియోగిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు."ఆరోగ్యమే మహాభాగ్యం" అన్న భావనతో ప్రతి ఒక్కరు జీవించాలని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ హై స్కూల్ ఈ ఛాంప్స్ విభాగంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలో గల నారాయణ హై స్కూల్ ఈ ఛాంప్స్ విభాగంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ ఫర్హాన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జోన్ డీజీఎం రిజ్వాన ఇమ్రాన్, ఈ కిడ్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి పాల్గొన్నారు. ప్రాథమిక విద్య నుండి ఉన్నత పాఠశాల నిర్దిష్ట లక్ష్యం వైపు అడుగుపెట్టే సందర్భంగా పట్టభద్రుల వేడుకలను జరుపుకోవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు క్యాప్ గౌన్ ధరింపజేసి పట్టభద్రులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు సాయి కృష్ణ, శిరీష, శ్యామల, వైస్ ప్రిన్సిపల్స్ శ్రీలేఖ, రేణుక, అకమిక్ డీన్ విక్రమ్, ఏవోబిఎన్ చారి,అధ్యాపధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి.

## కొత్తూరు గ్రామపంచాయతీకిదొమ్మాటి రాజేందర్ 25 వేల విలువైన వస్తువులు అందజేత

**రాయపర్తి ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" (99 చరణ ప్రణాళిక) లో బాగంగా స్వర్గీయ దొమ్మటి నారాయణ జ్ఞాపకార్థం వారి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ,వారి కుమారుడు దొమ్మటి రాజేందర్ గురువారం కొత్తూరు గ్రామ పంచాయతీకి సుమారు ?25,000 (స్టీల్ బ్యాంగ్)విలువైన అవసరమైన వస్తువులను అందజేసిసమాజ సేవలో తన ప్రత్యేకతను మరొక్కసారి నిరూపించారు! ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల అధికారులు డిపిఓ కల్పనా , ఎం పి ఓ ప్రకాష్ , స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల సప్ప సంతోష్ ,ఉప సర్పంచ్ చిప్ప శ్రీనివాస్ ,వార్డ్ సభ్యులు: 1వ వార్డ్ మెంబర్ కందికట్ల రేణుక యాకయ్య , 5వ వార్డ్ మెంబర్ చిర్ర నాగరాజు ,8వ వార్డ్ మెంబర్ సుబ్బయ్య,9వ వార్డు మెంబెర్ దొమ్మటి లలిత గ్రామ అధికారులు:గ్రామ కార్యదర్శి అస్మా,కారోబార్ కందికట్ల సురేష్,ముఖ్య అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీకి అందించిన సహకారానికి గుర్తుగా మండల అధికారులు కలిసి శ్రీ దొమ్మటి రాజేందర్ ని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇలాంటి సేవా భావం ఉన్న వ్యక్తులు సమాజానికి నిజమైన బలం.దొమ్మటి రాజేందర్ కుటుంబం చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శం.ఇది సేవ కాదు సమాజానికి ఇచ్చిన గొప్ప స్ఫూర్తి అన్నారు.

## వెల్తుర్లపల్లి గ్రామంలో గ్రామ సభ

**వెంకటాపూర్ ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం వెల్తుర్లపల్లి గ్రామ పంచాయతీలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామ సర్పంచ్ బొజ్జం శారద జగన్మోహన్ రావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు,ఇంకా జరుగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అదేవిధంగా గ్రామంలో ఆసరా పింఛన్లు పొందుతున్న లబ్దిదారుల పేర్లను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్,వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సభలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పర్సన్ పాలకుర్తి సారంగపాణి



**వర్ధన్నపేట, ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి:** వర్ధన్నపేట పురపాలక సంఘం నందు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 12 వార్డులలో వార్డు కౌన్సిలలర్ ల అధ్యకతన వార్డు సభ నిర్వహించుకోవడం జరిగింది. వార్డులలో ముఖ్య అతిధిగా చైర్ పర్సన్ పాలకుర్తి సారంగపాణి పాల్గొనడం జరిగింది.పాలకుర్తి సారంగపాణిమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం,అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా ప్రజల ఆకాంక్ష అవసరాలను అర్థం చేసుకొని వారికి నిజమైన ఆర్థిక భరోసాను కల్పించేలా సంక్షేమ పథకాలు రూపు దిద్దుతూ ముందుకు సాగుతుందని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామ వార్డు స్థాయిలలో ప్రజలకు వివరించడమే గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు. కమిషనర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం శుభ్రత అత్యంత కీలకమని పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల కాలుష్యం పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాలనీలో కమిటీలు ఏర్పాటు చేసి వారానికి ఒకరోజు శుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.మునిసిపల్ యాప్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేస్తే అధికారులు వెంటనే స్పందిస్తారని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, బెజ్జం పాపారావు, బానోత్ జ్యోతి, గుజ్జ వీర రాఘవరావు, నునావత్ కమిలి, మాలోత్ దేవేందర్,తిరుపతి సురేష్,చిలువేరు రమ, తుమ్మల అరుణ,సిలువేరు కుమారస్వామి,తిరుపల్లి వాణి వారి వార్డులలోని సమావేశం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ. సుధీర్ కుమార్ వైస్ చైర్మన్ నేతవత్ శిభారాణి, 1వ వార్డులో బెజ్జం పాపారావు, 2 వ వార్డులో బానోతు జ్యోతి 3. గుజ్జ వీర రాఘవరావు 4. నునవత్ కమిలి, 6వ వార్డులో మాలోతు దేవేందర్, 7వ వార్డులో తిరుపతి సురేష్, 9వ వార్డులో చిలువేరు రమ, 10వ వార్డులో తుమ్మల అరుణ, 11వ వార్డులో సిలువేరు కుమారస్వామి, 12వ వార్డులో తిరుపెల్లి వాణి వారి వార్డులలో సమావేశం నిర్వహించడం జరిగింది.

# తరిగొప్పుల కేజీబీవీ లో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం

**ఫార్మా టెక్నాలజీ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానం -బాలికలకు ఉచిత విద్య, హాస్టల్ సదుపాయం**

**కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్సునీత**

**జనగాం**

జనగాం జిల్లా తరిగొప్పుల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ )లో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫార్మా టెక్నాలజీ (వొకేషనల్) కోర్సులో చేరేందుకు అర్హత కలిగిన బాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ కోర్సులో విద్యార్థినులకు ఉచిత విద్యతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, ప్రాక్టికల్ ట్రైనింగ్ కోసం సదుపాయాలతో కూడిన ఫార్మా ల్యాబ్ అందుబాటులో ఉంటుంది. అలాగే ఉచిత హాస్టల్, పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలు మరియు సురక్షిత వాతావరణం కల్పించబడుతుంది. ఎస్ఎస్సి (10వ తరగతి) ఉత్తీర్ణులైన బాలికలు మాత్రమే ఈ కోర్సుకు అర్హులు. మెడికల్ మరియు ఫార్మసీ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ కోర్సు దోహదపడుతుందని పాఠశాల అధికారులు తెలిపారు.పరిమిత సీట్లు మాత్రమే ఉండడంతో ఆసక్తి గల విద్యార్థినులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు: 9346704232 ను సంప్రదించవచ్చు.

# ఘనంగా తూల్ల కుమారస్వామి పుట్టినరోజు వేడుకలు




**వర్ధన్నపేట ఏప్రిల్ 2, ప్రజాజ్యోతి** వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి 47వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల, పట్టణ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. అనంతరం భారీగా బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మున్సిపల్ కౌన్సిలర్లు సిలివేరు కుమారస్వామి యాదవ్, గుజ్జ వీర రాఘవ రావు, తిరుపతి సురేష్, తుమ్మల అరుణ-శ్రీధర్, బానోత్ జ్యోతి-నవీన్, మాజీ కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, ఒక్కోటు శ్రీను, మాజీ దేవస్థానం చైర్మన్ ఎరుకొండ వేణు గోపాల్ రావు, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు శ్రీధర్ యాదవ్, పూజారి రఘు, అంగోతు బిక్షపతి, భూక్య రామన్న, మార్త సారంగపాణి, కరిమిళ్ల వెంకటేశ్వర్ రావు, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి డా. కొండేటి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కొండేటి సుధాకర్, కొండేటి సంపత్, మైస వీరేష్, ఐత ఎల్లయ్య, సిలివేరు రాజు కుమార్, బండి సంతోష్, మేకల శ్రీనివాస్, పిట్టల రాజు, ఎలికట్టె యాకయ్య, గబ్బేట బాబు, ఎం.డి. మైబెల్లి తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు తూల్ల కుమారస్వామి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన రాజకీయ జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభల నిర్వహణ

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ**

**దేశాయిపేటలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న మంత్రి**

**నూతనంగా 5 కొత్త పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి**

**శానిటేషన్ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అవసరం**





వరంగల్ సిటీ, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి): ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు గ్రామ సభలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేటలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ కావేటి కవిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తగిన ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించడం ద్వారా సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని మంత్రి గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 'ఇందిరమ్మ రాజ్యం' వస్తుందని నమ్మి ప్రజలు తమను గెలిపించారని, ఆ విశ్వాసానికి అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నిరుపేదలు, మహిళలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లకు ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం వంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయని, ఈ పథకాల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలను జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తూ, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను కూడా తరచుగా తనిఖీ చేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశముందని, దీంతో మహిళలకు మరిన్ని రాజకీయ అవకాశాలు లభిస్తాయని అన్నారు. పట్టణాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, తడి--పొడి చెత్తను వేరు చేయాలని, శానిటేషన్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని మంత్రి సూచించారు. జీడబ్ల్యూఎంసీ స్వచ్ఛత యాప్‌పై ప్రజల్లో అవగాహన పెంచి వినియోగాన్ని ప్రోత్సహించాలని అన్నారు. వీధి వ్యాపారులు పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తీసుకున్న పలు కీలక నిర్ణయాలను మంత్రి వివరించారు. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి వరకు విస్తరించడం, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల మందికి రక్షణ కల్పించడం, కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం వంటి నిర్ణయాలు ప్రజలకు భరోసానిస్తాయని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు విస్తరించడం ద్వారా విద్యార్థుల పోషకాహారం మరియు హాజరు శాతం పెరుగుతాయని అన్నారు. దివ్యాంగ విద్యార్థులకు మోటారు సైకిళ్లు, ట్రైసైకిళ్ల అందజేయడం, పంట మార్పిడి విధానాలను ప్రోత్సహించడం, పట్టణాల్లో మిద్దె తోటలను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపడుతోందన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వినూత్న సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుండటం ఆనందదాయకమని తెలిపారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణలో అవకాశాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మార్చి 6 నుండి 15 వరకు శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించామని, వాటర్ ట్యాంక్‌ల శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఏప్రిల్ 6 నుండి జూన్ 12 వరకు చేపట్టబోయే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, సమ్మయ్య (అడ్మిన్), ఎంహెచ్ఓ డా. రాజేష్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలో సర్పంచ్ జాడి అచ్యుత్**




ఖానాపురం/ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువార ఖానాపురం మండలం అశోక్ నగర్ సర్పంచ్ జాడి అచ్యుత్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత ప్రజా ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో గౌరవ శాసన సభ సభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో గ్రామశీలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రజలు అందిపుచ్చుకోవాలని అందుకు మా సహకారం పూర్తిస్థాయిలో ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ పాలనలో ప్రజలకు పథకాలు అందుతున్నాయని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కదూర్ సారయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, కార్యదర్శి విజయ్ కుమార్, వార్డు మెంబర్స్ బుడిగే కొమురయ్య, కుస మునిదర్, వెన్నెల జ్యోతి, ఈసం నర్సయ్య, వీ సంపత్, వీ అనిత, జ్యోతి, భూ స్వరూప, ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ సిటీ, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి): వరంగల్ మహానగరంలో విశ్వహిందూ పరిషత్ మరియు భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని రంగశాయిపేట మహంకాళి ఆలయ ప్రాంగణంలో హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. శోభాయాత్రలో భాగంగా హనుమాన్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి భక్తి శ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తి భావంతో కొనసాగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. యువతలో దేశభక్తి, ధార్మిక విలువలు పెంపొందించడానికి హనుమాన్ శోభాయాత్రలు దోహదపడ తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామాల అభివృద్ధికి వేగం

**99 రోజుల కార్యాచరణలో**

**భాగంగా పంచాయతీల్లో ప్రత్యేక కార్యక్రమాలు**



ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 2, కన్నాయిగూడెం : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కన్నాయిగూడెం మండలంలోని ఏటూరు, చింతగూడెం, బుట్టాయిగూడెం, ముప్పనపల్లి తదితర పంచాయతీలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, అధికారులు కలిసి తెలంగాణ గీతాన్ని ఆలపించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తూ తెలంగాణ గీతం ద్వారా ఐక్యతను చాటారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు నివేదికలను సమర్పించారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరుతూ, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో నిరుపేద కౌలు రైతు మృతి

**మండల కేంద్రంలో విషాదం**



గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 02 గణపురం మండల కేంద్రానికి చెందిన నిరుపేద కౌలురైతు వడదెబ్బతో పెండ్యాల తిరుపతి (34) అనే రైతు మృతి చెందాడు. గ్రామస్థులు , కుటుంబ సభ్యుల కథనం ప్రకారం తిరుపతి గ్రామానికి చెందిన శ్రీపతి రాజనర్సు వద్ద పొలాన్ని కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. బుధవారం సాయంత్రం వ్యవసాయ పనుల నిమిత్తం చేనుకు వెళ్లిన ఆయన, రాత్రి వరకు తిరిగి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ లభించలేదు. గురువారం ఉదయం తోటి రైతులు పొలంలో తిరుపతి మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ తగిలి ఆయన మరణించి ఉంటారని భావిస్తున్నారు. మృతునికి భార్య సరిత,కుమారుడు మహీధర్, కుమార్తె పల్లవి ఉన్నారు. మండల కేంద్రంలో తిరుపతి మృతితో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అంగన్ వాడీ కేంద్రాలలో చిన్నారుల బంగారు భవిష్యత్తు

**- పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల బంగారు భవిష్యత్తుకు ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.గురువారం ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం చల్వాయి గ్రామంలోని లక్నవరం క్రాస్ వద్ద ఉన్న కిచెన్ షెడ్ లో మంత్రి సీతక్క,స్త్రీ శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రన్,జిల్లా కలెక్టర్ దివాకరలతో కలిసి అంగన్ వాడీ టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడానికి,డిజిటలైజేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రభుత్వం నూతన స్మార్ట్ ఫోన్లను అందిస్తుందని స్పష్టం చేశారు.నూతన స్మార్ట్ ఫోన్ ద్వారా అంగన్ వాడీ టీచర్లు గర్భిణీలు,బాలింతలు,0-6 సంవత్సరాల పిల్లల వివరాలను నమోదుచేసి వారి వివరాలను డిజిటల్ రికార్డుల్లో భద్రపరచడం జరుగుతుందని, అంగన్ వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలు మహిళలు రోజువారి హాజరు నమోదు చేయాలని,పిల్లల ఎత్తు,బరువు,పోషకాహారం పంపిణీ వివరాలను ఎప్పటి కప్పుడు ప్రభుత్వానికి డేటా అందించాలని అన్నారు.వీటి ద్వారా అంగన్ వాడీ కేంద్రంలో పనితీరు ఒకే చోట నుండి మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న 5జి స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తూ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు అంగన్ వాడీ కేంద్రాల పని తీరును పిల్లలు,గర్భిణి స్త్రీలు, బాలింతలు అంగన్ వాడీ కేంద్రాలు అందించే పౌష్టిక ఆహార వివరాలను ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అంగన్ వాడీ టీచర్లకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అంగన్ వాడీ కేంద్రాలనుతీర్చిదిద్దుతుందని గ్రామాలలో ఉండే పిల్లలను అంగన్ వాడీ కేంద్రాలలో చేరే విధంగా చూడాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించి వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని,అంగన్ వాడీ కేంద్రాలు సౌకర్యాల వసతులతో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తూ ప్రీ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం విద్యనుసైతం ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా 545 టీచర్లకు 5జి స్మార్ట్ ఫోన్ లను అందించడం జరిగిందని,పోషన్ ట్రాకర్, ఎన్ హెచ్ టిఎస్ మొబైల్ అప్లికేషన్లను 5జి స్మార్ట్ ఫోన్ల ద్వారా సులభతరంగా ఉపయోగించవచ్చని అన్నారు.అంగన్ వాడీటీచర్లు సమయపాలన పాటిస్తూ పౌష్టికాహారం అందించడంలో ప్రత్యేకశ్రద్ధ వహించాలని,విధి నిర్వహణలో సమస్యలు తలెత్తితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో స్త్రీశిశుసంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ,స్థానిక సర్పంచ్ మేకల రాధ,డిడబ్ల్యుఓ ప్రేమ లత,సంబంధితఅధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గ్రామసభలు**

**- వెంకటాపురం గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



**వెంకటాపురం, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం వెంకటాపురం మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో గ్రామసభలను అధికారులు,ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ తాటి సరస్వతి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గ్రామాల్లో తాగునీరు,రహదారులు పారిశు ధ్యం,విద్యువైద్యం వంటి సదుపాయాలకు అధిక ప్రాధాన్యమిస్తు న్నామని తెలిపారు.అధికారులు,ప్రజాప్రతినిధులు గ్రామస్థాయి లోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అన్నారు.రైతు భరోసా,గృహజ్యోతి,మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని సూచించారు.ఈ నెలలో రెండో దశలో మంజూరయ్యే ఇందిరమ్మ ఇండ్లను ఈ మండలానికి ఎక్కువ మొత్తంలో వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.గ్రామ సభలో ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటుచేసిన 100 కెవిఎ కరెంటు ట్రాన్స్ఫారంను విద్యుత్ శాఖ ఏడిఈ,ఏఈ సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు.వివిధ విద్యుత్ స్కీముల ద్వారా రైతులకు,విద్యుత్ వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ చైతన్య పరుస్తున్న ఏడిఈ ఉమా రావును,వెంకటాపురం పట్టణ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న అసిస్టెంట్ లైన్మెన్ ఫరీద్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సన్నీ,తాసిల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో జిమ్మిలాల్,ఎంఈఓ జివివి సత్యనారాయణ,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిడెం మోహన్ రావు,మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,జిల్లా నాయకులు మన్యం సునీల్,యువ నాయకులు బాలసాని వేణు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## శోభాయాత్రలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన ఏకేఆర్ కన్స్ట్రక్షన్స్




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి):** శ్రీ హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రంగశాయిపేట మహంకాళి దేవాలయం నుండి వీర హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకేఆర్ కన్స్ట్రక్షన్స్ బాధ్యులు తాళ్ల పెల్లి అర్జున్, బక్కి రంజిత్, ఆరె కార్తిక్ లు ముందుకు వచ్చి భక్తులకు మజ్జిగ, వాటర్ బాటిళ్లు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. శోభాయాత్రలో భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చల్లని మజ్జిగను అందించారు. ఈ సేవతో భక్తులు ఉపశమనం పొందుతూ నిర్వాహకులను అభినందించారు. సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని, ఇటువంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని పలువురు పేర్కొన్నారు. ఏకేఆర్ కన్స్ట్రక్షన్స్ బాధ్యుల సేవా తత్వాన్ని భక్తులు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికే ప్రగతి ప్రణాళిక

**ప్రజాపాలన అబ్జర్వర్ హుస్సేన్ బాబా**



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 02** గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికే 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ప్రజాపాలన అబ్జర్వర్ హుస్సేన్ బాబా అన్నారు. గురువారం గ్రామస్థులతో కలిసి రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ప్రజాపాలనలో అందుతున్న సంక్షేమ పథకాలపై రూపొందించిన వీడియోను వీక్షించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన 28 నెలల్లో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం, వారి అవసరాలను తెలుసుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను చేపట్టారని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డు స్థాయిలో అభివృద్ధి జరగాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలి

**- ఏఎస్ఐ అక్బర్ బాషా**



**వెంకటాపురం,ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండల పరిధిలోని మరికాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వెంకటాపురం ఏఎస్ఐ అక్బర్ బాషా గురువారం పలు సూచనలు అందించారు.గురువారం మరికాల గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు విధులు నిర్వర్తించేందుకు వెళ్లిన భాషా సమీపంలోని పాఠశాల విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు అందించారు.విద్యార్థులు ఇష్టపడి,కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి, తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాలలో పెయింటింగ్ నిమిత్తం ఐదు వేల రూపాయల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.కాగా ఏఎస్ఐ అక్బర్ బాషాను పాఠశాల ప్రధానోపాధ్యా యులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి

- అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట
- ప్రతి మహిళను మహిళా సంఘాలలో చేర్పించాలి.
- పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
గ్రామాల అభివృద్ధిలో గ్రామం లోని ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని,ప్రతి మహిళను మహిళా సంఘాలలో చేర్పించడానికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కఅన్నారు. గురువారం ములుగు మున్సిపాలిటీలోని ఆరవ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ములుగు మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ..మండల, జిల్లా,రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల లబ్దిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలుతీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని,పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడానికి కోటి 25 లక్షల రూపాయలతో ప్రత్యేక వాహనాలను కొనుగోలు చేయడమే కాకుండా 50 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులను ఈ నెల15 నుండి ప్రారంభించడం జరుగుతుందని వివరించారు.పారిశుద్ధ్య కార్మికులు నిత్యం పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం హర్షించదగ్గ విషయమని, వారి వేతనాల పెంపు కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకో బోతున్నదని తెలిపారు.అన్ని రంగాలలో మహిళలు ప్రాతినిధ్యం వహించేందుకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని,జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘాల వారికి రూ.57 వేల కోట్ల రూపాయల వడ్డీలేనిరుణాలు అందించడం జరిగిందని, మరో రూ.43 వేల కోట్ల రూపాయల రుణాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,పలు రకాల పెన్షన్లు పొందని నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలని,ప్రతి కుటుంబంలోని మహిళ సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు.మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించడం కోసం ఒక్కొక్క మహిళకు 5 వేల నుండి 10 వేల రూపాయల విలువ గల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,ప్రతి సంఘ సభ్యురాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. సంఘంలోని సభ్యురాలు రుణాలు పొంది మరణించిన పక్షంలో 2 లక్షల రూపాయల రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తున్నదని,ఇప్పటివరకు 41 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగిందని వివరించారు.బ్యాంకు తరహా లోనే స్త్రీనిధి,సెర్ప్ సంస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హనుమత్ విజయోత్సవాలు వేయి స్తంభాల దేవాలయం లో ఘనంగా ప్రారంభం



**హనుమకొండ ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)**
చారిత్రకంగా ప్రసిద్ధి చెందిన రుద్రేశ్వర స్వామి వారి వేయి స్తంభాల దేవాలయం లో చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా హనుమత్ విజయోత్సవాలు ఘనంగాప్రారంభమయ్యాయి. శీఘ్రంగా అనుగ్రహించే దైవంగా భావించే ఆంజనేయ స్వామిని స్మరించుకుంటే భయాలు, రుగ్మతలు తొలగి, మనసులోని కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తారు.ఈ సందర్భంగా పంచముఖ వీరాంజనేయ స్వామికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 20 లీటర్ల ఆవుపాలు, 20 కిలోల పెరుగు, తేనె, చక్కెర, నెయ్యి, సుగంధ ద్రవ్యాలతో మహా అభిషేకం చేశారు. అనంతరం పంచసూక్తాలు, హనుమాన్ నామాలతో ఆకు పూజ, తులసీదళార్చన, పుష్పార్చన నిర్వహించి, నూతన వస్త్రాలతో స్వామివారిని అలంకరిం చారు.నై వేద్యంగా అరటిపండ్లు, చిత్రాన్నం సమర్పించి, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలదారులు హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణాలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.చైత్ర పౌర్ణమి నుండి వైశాఖ బహుళ దశమి వరకు, హనుమాన్ జయంతి వరకు 40 రోజుల పాటు ఈ విజయోత్సవాలు కొనసాగనున్నాయి.పురాణాల ప్రకారం, రామాయణం లోని సుందరకాండలో సీతమ్మను దర్శించిన అనంతరం అశోకవనాన్ని ధ్వంసం చేసి, లంకను దహనం చేసిన ఘట్టం చైత్ర పౌర్ణమి నాడే జరిగినదిగా భావిస్తారు. అందువల్ల ఈ రోజు హనుమత్ విజయోత్సవంగా ఆచరించడం ఆనవాయితీగా కొనసాగుతోంది."యతో ధర్మస్తతో హనుమః -- యతో హనుమః తతో జయః" అనే సూత్రాన్ని ప్రతిపాదిస్తూ, ధర్మం ఉన్న చోట హనుమంతుడు ఉంటాడని, హనుమంతుడు ఉన్న చోట విజయం సాధ్యమవుతుందని ఆధ్యాత్మికవేత్తలు పేర్కొన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ప్రణవ్, కాశీ లింగాచారి ఆధ్వర్యంలో, ఆలయకార్య నిర్వహణాధికారి డి. అనిల్ కుమార్ పర్యవేక్షణలో కార్యక్రమా లునిర్వహించబడ్డాయి. ఈ రోజు పూజా కార్యక్రమాలకు రాష్ట్ర రైతు సంఘం నాయకుడు, ఓసీ జెఏసీ ఆల్ ఇండియా కన్వీనర్ పోలాడి రామారావు దాతగా వ్యవహరించారు.

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పేదలకు మేలు

**వెంకటాపురం, ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని విఆర్కె పురం పంచాయతీలో గురువారం జరిగిన గ్రామ సభలో పాల్గొన్న పంచాయతీ పరిధి గ్రామాలలోని ప్రజలు అధికారుల ముందు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకుంటున్నామని అన్నారు.బేస్ మెంట్ కు,లెంటల్ లెవల్ కు సంబంధించిన డబ్బులు సకాలంలో తమ ఖాతాలో పడుతున్నాయని అన్నారు.పూరి గుడిసెల్లో,రేకుల ఇళ్లల్లో నివసించే మాకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి గూడు కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి,శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళల లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలైన ప్రతి అర్హులకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## దొంగతనానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మార్చి 31/3/2026 రోజున నరిగే సంధ్య భర్త రవి వారి ఇంటి తాళం పగలగొట్టి నగదు, బంగారం వెండి వస్తువులు ఎత్తుకు వెళ్లారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం ఎల్కతుర్తి శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పోలీస్ వాళ్లను చూసి పారిపోవుటకు ప్రయత్నిస్తుండగా ఆ వ్యక్తిని పట్టుకొని విచారించగా అతని పేరు వలపదాసు ప్రవీణ్ తండ్రి చంద్రమౌళి గ్రామం పత్తిపాక తను ఎల్కతుర్తి లో చేసిన దొంగతనం ఒప్పుకొని తన వద్ద బంగారపు కమ్మల బుట్టాలు మాటీలు బంగారి పోగులు మూడు వెండి చైన్స్ లాకెట్లు వెండి బ్రాస్లెట్లు పట్టగొలుసులు వెండి పోగులు వెండి చంద్రహారం దాదాపు 9 గ్రాముల బంగారం 210 గ్రాముల వెండి, నగదు ?20,000 మొత్తం 95 వేల రూపాయల విలువ గల వస్తువులను స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ కానిస్టేబుళ్లు భాస్కర్, బక్కయ్య, రంజిత్ కుమార్, సుమన్, హోంగార్డులు భాస్కర్, శ్రీనివాసులను సిఐ పులి రమేష్ అభినందించారు.

## కేజీబీవీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ధర్మసాగర్, ఏప్రిల్ 02(ప్రజాజ్యోతి)**




హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సరంలో సీఈసీ గ్రూపులోఉన్న 40సీట్లకు గాను తెలంగాణ గురుకుల జూనియర్ కళాశాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీఆర్జేసీ సెట్-2026) కోసం అర్హత గల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి మాధవి ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో సీఈసీ గ్రూపుల్లో ప్రవేశాలు కల్పించబడతాయి. ప్రస్తుతం 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినిలు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు అధికారిక వెబ్సైట్ **https://tgrjc.cgg.gov.in** లో మార్చి 16, 2026 నుండి ఏప్రిల్ 15, 2026 వరకు స్వీకరించబడతాయని ప్రవేశ పరీక్ష మే 3, 2026న నిర్వహించబడుతుంది అన్నారు. దరఖాస్తు ఫీజు రూ.200గా నిర్ణయించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో రెగ్యూలర్ ఇంటర్ విద్యతో పాటు క్లాట్ కోర్సులో ప్రత్యేక ఫ్యాకల్టీతో, ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతాయని ప్రత్యేక అధికారి పేర్కొన్నారు.

# తండ్రి ఇంటి ముందే కుమారుల మృతదేహాల పూడ్చివేత

**అక్రమ సంబంధం ముంచిన సంసారం: కన్నకొడుకులనే కాటికి పంపిన కసాయి తండ్రి!**

**బోడ మాణిక్యం తండాలో విషాదం..**





**చెన్నారావుపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)**
మమకారం మరిచాడు.. కట్టుకున్న భార్య, కన్న బిడ్డలనే కాటికి పంపాడు. అక్రమ సంబంధం మోజులో పడి పచ్చని సంసారాన్ని బుగ్గిపాలు చేసిన ఒక కసాయి తండ్రి ఉదంతం హృదయాలను కలచివేస్తోంది. హైదరాబాద్ మూసాపేటలో చోటుచేసుకున్న ఈ ముగ్గురి మరణాల ఉదంతం, వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ ఉద్రిక్తత ఎట్టకేలకు శుక్రవారం సద్దుమణిగింది.

**అసలేం జరిగింది?..**
బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ ప్రవీణ్, స్రవంతి దంపతులు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లోని మూసాపేటలో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు. అయితే, ప్రవీణ్ మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో ఇంట్లో నిత్యం కలహాలు మొదలయ్యాయి. ఈ గొడవలు ముదిరి చివరకు స్రవంతి తన ఇద్దరు కుమారులతో కలిసి బలవన్మరణానికి పాల్పడింది. ప్రవీణ్ వేధింపుల వల్లే తన కూతురు, మనవళ్లు చనిపోయారని స్రవంతి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**ఇంటి ముందే సమాధులు..**
ప్రవీణ్ చేసిన తప్పుకు నిరసనగా, అతని కళ్లు తెరిపించేలా స్రవంతి బంధువులు ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. తండాలోని ప్రవీణ్ ఇంటి గుమ్మానికి ఎదురుగానే గొయ్యి తీసి, ఇద్దరు కుమారుల మృతదేహాలను అక్కడే పూడ్చిపెట్టారు. తండ్రి చేసిన పాపానికి సాక్ష్యంగా ఈ సమాధులు ఇక్కడే ఉండాలి అంటూ పట్టుపట్టారు. స్రవంతి మృతదేహానికి మాత్రం దహన సంస్కారాలు నిర్వహించారు.

**కదిలిన తండా.. తీసే ప్రసక్తే లేదని వెల్లడి**
ఈ ఘటనతో తండాలో మూడు రోజుల పాటు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు రెవెన్యూ అధికారులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ గ్రామస్తులు వినలేదు. పూడ్చిన మృతదేహాలను బయటకు తీస్తే గ్రామానికి అరిష్టం వస్తుందని, వాటిని తీసే ప్రసక్తే లేదని తండావాసులు తెగేసి చెప్పారు. ప్రవీణ్ చేసిన పనికి స్రవంతి బంధువులు చేసిన ఈ పని సరైనదేనని పలువురు స్థానికులు మద్దతు తెలపడం గమనార్హం. మృతదేహాల పూడ్చివేతతో ప్రస్తుతానికి ఉద్రిక్తత సద్దుమణిగినప్పటికీ, తండాలో మాత్రం విషాదఛాయలు అలుముకున్నాయి. అక్రమ సంబంధం ఒక నిండు కుటుంబాన్ని ఎలా బలి తీసుకుంటుందో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనమని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# మన ఊరు మన బాధ్యత

**రొయ్యూరు గ్రామంలో 99 రోజుల ప్రణాళిక గ్రామ సభ**

**ఏటూర్ నాగారం మార్చి 02 ప్రజా జ్యోతి**
ఏటూర్ నాగారం మండలంలోని రొయ్యూరు గ్రామం గ్రామ పంచాయతీ అభివృద్ధికి కట్టుబడి "మన ఊరు – మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా 99 రోజుల ప్రణాళికను రొయ్యూరు గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ అధ్యక్షత వహించగా, గ్రామ కార్యదర్శి హీరూ నాయక్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, చెత్త నిర్వహణ, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ, విద్యా మరియు ఆరోగ్య సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత. 99 రోజుల ప్రణాళిక ద్వారా రొయ్యూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు. గ్రామ కార్యదర్శి హీరూ నాయక్ మాట్లాడుతూ, ప్రజల సహకారం ఉంటే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని పేర్కొన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని తమ సూచనలు తెలియజేశారు. 99 రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు, శ్రమదానం, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రొయ్యూరు గ్రామంలో 99 రోజుల అభివృద్ధి ప్రణాళిక ప్రారంభం సర్పంచ్ కావిరి అర్జున్ ఆధ్వర్యంలో కార్యక్రమం పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్ల అభివృద్ధిపై దృష్టి ప్రజల భాగస్వామ్యంతో అమలు గ్రామ ప్రజల సమిష్టి కృషితో ఈ 99 రోజుల ప్రణాళిక విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పది పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

**- పాల్గొన్న జిల్లా ఉల్లాస్ కో ఆర్డినేటర్ కృష్ణబాబు**



**వెంకటాపురం,ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి) :**
వెంకటాపురం మండలంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.సిద్ధార్థ రెడ్డి గురువారం తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం రంగరాజపురం పాఠశాలలో విద్యార్థుల అభ్యాసన,సామర్థ్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు.వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు.మన ఊరు మన బడి పథకం కింద చేపట్టిన పాఠశాల భవనాల నిర్మాణం పై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివరాలు తెలియజేయగా, భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు.ఈ పర్యటనలో జిల్లా ఉల్లాస్ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణ బాబు,డిసీసీఏ రాజు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదాపురం పాఠశాలలో ఘనంగా వార్షిక దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల ఏప్రిల్ 2, (ప్రజాజ్యోతి):**




దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో వార్షిక దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయులు నల్ల లలిత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏంఈఓ కళావతి, ఎస్సై సృజన్ కుమార్ హాజరై విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. విద్యార్థుల సంఖ్య పెరగడానికి సహకరించిన కమిటి సభ్యులను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామన్న విద్యాసంవత్సరంలో ఇంకా అధిక సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలో చేరేలా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న వసుతలపై ల వివరించారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు కావల్సిన అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుంది అని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు సుమారు 200 మందికి పైగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు, నాటికలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని ఉపాధ్యాయులు తెలిపారు. పిల్లల విద్యాభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కాగా ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన బిల్లా ఫౌండేషన్ ప్రతినిధి బిల్లా రమేష్ కు, పూర్వ విద్యార్థులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు, పాఠశాలపై గ్రామస్తుల్లో మరింత విశ్వాసం పెరిగింది పలువురు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం చెల్లించాలి

**అధికారుల నిలదీత**



**ఏటూర్ నాగారం మార్చి 02 ప్రజాజ్యోతి**
రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలినీ బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుళమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. ఏటూరునాగారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అధ్యక్షతన 99రోజుల ప్రణాళిక లో భాగంగా గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గత యాసంగి సీజన్‌లో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను, ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం అందకపోవడాన్ని సభ దృష్టికి తీసుకెళ్లారు.గత యాసంగి సీజన్‌లో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి ?10,000 నష్టపరిహారం అందిస్తామని మంత్రి సీతక్క ప్రకటించిన విషయాన్ని లక్ష్మణ్ బాబు గుర్తు చేశారు.అయితే, ఇంతవరకు ఆ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాలేదని, అదేవిధంగా రైతు భరోసా కు సంబంధించిన డబ్బులను ముక్కలు చేసి వేయడం సరికాదని ఈ విషయాన్ని గ్రామ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు వెంటనే న్యాయం చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఏటూరునాగారం జడ్పీ ఎస్–ఎస్ హైస్కూల్ దుస్థితిపై కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పాల్గొని పాఠశాల సమస్యలపై అధికారులను నిలదీశారు. విద్యుత్ లైన్ల అడ్డంకితో నిలిచిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిలిచి పోవడం జరుగుతుంది అన్నారు. గ్రామ సభలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ పేద ప్రజల ఇళ్లపై నుండి వెళ్తున్న విద్యుత్ లైన్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన పలువురు లబ్ధిదారులు, తమ స్థలాల పైనుంచి కరెంటు తీగలు వెళ్తుండటంతో ఇళ్లు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ గ్రామంగా నాగారం నిలవాలి

**బాల్య వివాహాలను నిర్మూలించాలి**

**బాలికలను ఉన్నత విద్యవైపు ప్రోత్సహించాలి**

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



**హసన్ పర్తి,ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు గ్రామస్తుల సహకారంతో నాగారం ఆదర్శంగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ ను గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా.. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేనివిధంగా రాష్ట్రం లో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పింఛన్లు తదితర ఎన్నో పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయానికొస్తే ఒక్కో గ్రామానికి దాదాపుగా 35పైగా ఇండ్లు మంజూరై ఉన్నాయన్నారు. ఒక్క నాగారం గ్రామంలోనే 800 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, గృహ జ్యోతి పథకం కింద 63 లక్షల రూపాయలు వినియోగదారులకు ఉచిత విద్యుత్ ప్రయోజనం కలిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ అమలుకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎల్ త్రీ లో ఉన్న వారికి తదుపరి ఇచ్చే ఇండ్లు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంచి అవకాశాన్ని కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావాలన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ఆరోగ్య కేంద్రం, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లయితే సర్పంచ్ బాధ్యత తీసుకుని పరిష్కరించాలని సూచించారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలు అంటే మహిళా శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతి నెల సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. గతంలో ఏవైనా రుణాలు తీసుకోవాలంటే ఇబ్బందులు ఉండేవని, కానీ ప్రస్తుతం మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తామని బ్యాంకర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలను వంద శాతం తిరిగి చెల్లిస్తారనే నమ్మకం బ్యాంకర్లలో ఉందని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించినప్పుడు సంఘాలకు సంబంధించిన రుణాలు తీసుకోవడం చెల్లించడం లాంటివి చర్చించడంతోపాటు గ్రామానికి సంబంధించిన అంశాలను కూడా చర్చించాలని అన్నారు. ఆదర్శ గ్రామం అంటే మంచి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్స్ మాత్రమే కాదని ఒక్కరూ కూడా పోషణ లోపం లేని పిల్లలు, ఒక్కరు క్షయ వ్యాధి లేకుండా, రక్త హీనతతో గర్భిణీలు లేకుండా ఆదర్శ గ్రామంలో ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా ఏ అమ్మాయి పెళ్లి గ్రామంలో జరగకుండా చూసుకోవాలన్నారు. బాల బాలికలు డిగ్రీ వరకు చదివే విధంగా ప్రోత్సహించాలన్నారు. పిల్లల ఇష్ట ప్రకారం ఎక్కడి వరకు చదువుకోవాలనుకుంటే అక్కడి వరకు చదివించాలని సూచించారు. నాగారం గ్రామం కూడా ఆదర్శంగా ఉండే విధంగ తీర్చిదిద్దుదామన్నారు. గ్రామస్తుల సమష్టి సహకారంతోనే ఆదర్శ గ్రామం సాధ్యమని పేర్కొన్నారు. గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాల గురించి గ్రామానికి చెందిన తోట ప్రవీణ్ ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, ఇతర శాఖల అధికారులు గ్రామ అభివృద్ధికి సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా హౌసింగ్ పీడీ సిద్దార్థ నాయక్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, జడ్పీ డిప్యూటీ సీఈవో రవి, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో సుమన వాణి, విద్యుత్ శాఖ డీఈ అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**హసన్‌పర్తి,ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి):**
సైబర్ జాగ్రుత దివస్ సందర్భంగా శ్రీ రాజేశ్వరి ఇంజినీరింగ్ మహిళా కళాశాల సేవా దళం, సైబర్ నేరాల క్లబ్ ఆధ్వర్యంలో నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సేవా దళం ఇన్‌చార్జి డాక్టర్ కె. మహేంద్ర శర్మ, సైబర్ నేరాల క్లబ్ అధిపతి డాక్టర్ ఈ. సుదర్శన్, స్పార్క్ సైబర్ క్లబ్ ఇన్‌చార్జి ఝాన్సీ రాణి, విద్యార్థి ప్రతినిధులు అమృత, ఖజాంచి మనోగ్న పాల్గొన్నారు.అలాగే కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కె. రాధిక, విశ్వవిద్యాలయం స్పార్క్ క్లబ్ సభ్యులు కూడా కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్. రవి, వరంగల్ సైబర్ నేరాల పోలీస్ స్టేషన్ ఎస్సై చరణ్ పాల్గొని విద్యార్థులకు వివిధ రకాల సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలు, ఉద్యోగ మోసాలు, సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే నేరాలు, ఆన్‌లైన్ విక్రయ వేదికల మోసాలు తదితర అంశాలపై వివరించారు. అలాగే మానవ అక్రమ రవాణా, బ్యాంకు ఖాతాల విక్రయం, ఆన్‌లైన్ పందేల ప్రమాదాలపై కూడా విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. వినియోగదారుల భద్రత కోసం మొబైల్, సామాజిక మాధ్యమాలలో తప్పనిసరిగా అమలు చేయాల్సిన భద్రతా సెట్టింగుల గురించి సూచనలు ఇచ్చారు. అనుమానాస్పద లింకులు, కాల్స్‌కు స్పందించకూడదని, వ్యక్తిగత వివరాలను ఎవరికీ పంచుకోరాదని హెచ్చరించారు.విద్యార్థులు అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలను నివారించవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మంచి చైతన్యం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజల జీవితాల్లో మార్పే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**హసన్‌పర్తి,ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావాలన్నదే తమ సంకల్పమని 66వ విభాగం కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మేము పాలకులు కాదు, సేవకులమనే భావనతో ప్రజలతో కలిసి ముందుకు సాగుతున్నామని వారు పేర్కొన్నారు. ప్రజా పాలన--ప్రజా ప్రణాళికలో భాగంగా వర్ధన్నపేట శాసనసభ్యుడు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ హసన్‌పర్తిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు మూడునెలలు పూర్తయ్యాయని, ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటూనే గత పాలకుల తప్పిదాలను సరిదిద్దుతూ సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా పనిచేస్తోందని తెలిపారు. విభాగంలో 560 కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు రావగా, 552 కార్డులు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద 2023 నుంచి ఇప్పటివరకు 18 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు.మహిళా సంఘాలు 342 ఉండగా, వడ్డీ లేని రుణాలుగా 13 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తొలి విడతలో 120 ఇళ్లు మంజూరు కాగా, అందులో 70 ఇళ్లు ఇప్పటికే మంజూరయ్యాయని, మిగతావి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. రెండో విడత ఇళ్ల మంజూరు కూడా ఈ నెలలో చేపడతామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వాలతో పోలిస్తే ఈ విభాగానికి అన్ని విధాలుగా న్యాయం జరిగిందని, ప్రతి కాలనీలో రహదారులు మంజూరు చేసినట్లు తెలిపారు. మిగతా రహదారులు కూడా త్వరలో మంజూరు అవుతాయని చెప్పారు.ప్రజల అవసరాలే కేంద్ర బిందువుగా ప్రతి నిర్ణయం తీసుకుంటున్నామని, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఉప ఎన్నికలు, పంచాయతీ, పట్టణ ఎన్నికల్లో వరుస విజయాల నేపథ్యంలో మార్చి 6 నుంచి 99 రోజుల పాటు విభాగ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అధికారి విభాగ సమస్యల పరిష్కారానికే కట్టుబడి పనిచేయాలని సూచించారు.మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు సౌకర్యం, ఐదు వందల రూపాయలకు వంటగ్యాస్, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 2047 దృష్టితో అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రస్థానంలో నిలపాలన్నదే లక్ష్యమని తెలిపారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విభాగ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, పుల్ల రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, పెద్దమ్మ నరసింహరాములు, గొర్రె కిరణ్‌కుమార్, మండల సామాజిక మాధ్యమ సమన్వయకర్త బిగుళ్ల సురేష్, తాళ్ల మధు, వీసం సురేందర్ రెడ్డి, గరిగే రాజు, పల్లెపు అనుషతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02, (ప్రజా జ్యోతి):**



నగరంలోని వంద ఫీట్ల రోడ్డు, వడ్డెపల్లిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఆకస్మికంగా సోదాలు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ చాంబర్ లో రికార్డులను పరిశీలిస్తూ, కార్యాలయంలోని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.ఇటీవల ఈ కార్యాలయంపై తీవ్ర అవినీతి ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో ఏసీబీ దాడులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వరంగల్ రేంజ్ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో రెండు బృందాలుగా విభజించిన అధికారులు ఆఫీస్‌లోని ఫైళ్లు, లావాదేవీల రికార్డులను సమగ్రంగా తనిఖీ చేస్తున్నారు.ఈ సోదాలకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి
# రూ.1 లక్షల ఆర్థిక సహాయం

**ధర్మసాగర్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**



ధర్మసాగర్ మండలంలోని సాయిపేట గ్రామానికి చెందిన కేశోజు వెంకటేశ్వర్లు గారి రెండవ కుమారుడు సత్యరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన గ్రామ సర్పంచ్ శ్రీమతి ఆడాలి లక్ష్మీ నాగరాజు గారు, నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరి గారిని కలిసి బాధితునికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ప్రభుత్వం తరఫున రూ. 1,00,000లను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా బాధితుడు సత్యరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జోగాల నాగేంద్రం గారు, ఉప సర్పంచ్ జోగాల రాజేందర్ గారు, వార్డు సభ్యుడు సోంపెల్లి నాగరాజు గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వక్కలు సుమన్ మరియు లబ్ధిదారుడు కేశోజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామ సభలతో సమస్యల పరిష్కారం: గుంటిపల్లి రేణుక

**ధర్మసాగర్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పల్లెల్లో నిర్వహిస్తున్న గ్రామసభలు ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా ఉపయోగపడతాయని ముప్పారం గ్రామ సర్పంచ్, రాష్ట్ర మహిళా సర్పంచుల ఫోరం కన్వీనర్ గుంటిపల్లి రేణుక తెలిపారు. ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వివిధ సమస్యలపై సర్పంచ్‌కు గ్రామస్తులు వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గ్రామస్తులకు వినిపిస్తూ ప్రభుత్వ పథకాల అమలుపై గ్రామసభలో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా విలేజ్ క్యాబినెట్ ఏర్పాటు చేసి, వార్డు సభ్యులకు పని విభజన చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం గ్రామంలో అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, కల్యాణ లక్ష్మి చెక్కులు, పెన్షన్లు సకాలంలో అందిస్తున్నామని వివరించారు. తమ గ్రామానికి వందకు పైగా ఇండ్లు మంజూరు కావడం ఆనందకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, గ్రామ కార్యదర్శి ఆకార సురేష్, ఇన్‌చార్జి అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించారా?
### గ్రామసభలో ఎంపీడీవోను ప్రశ్నించిన సామాన్యుడు
### ధర్మసాగర్ గ్రామ సభలో ఉద్రిక్తత

**ధర్మసాగర్, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి)**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని ఒక సామాన్యుడు అధికారులను ప్రశ్నిస్తూ సభలో నిలదీశాడు. సభలో పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)ను ఉద్దేశించి, "మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించారా?" అని ఆ వ్యక్తి ప్రశ్నించాడు. దీనికి ఎంపీడీవో "చదివించలేదు" అని సమాధానం ఇవ్వడంతో సభలో కొంతసేపు చర్చకు దారి తీసింది. దీనిపై స్పందించిన సామాన్యుడు, "మీరు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించకపోతే, మా పిల్లలను ఎలా అక్కడికి పంపిస్తాం?" అంటూ అధికారులను నిలదీశాడు. ప్రభుత్వ పాఠశాలల నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ సమాధానం కోరాడు. అంతేకాకుండా, గ్రామసభలో అనవసర ప్రసంగాలు ఆపి ప్రజల సమస్యలపై చర్చ జరిపించాలని కోరుతూ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ ఘటనతో గ్రామసభలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం సర్పంచ్ పరిస్థితిని చక్కదిద్దుతూ సమావేశాన్ని కొనసాగించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

**హసన్ పర్తి,ఏప్రిల్ 2(ప్రజాజ్యోతి):**



తొలి బహుజన విప్లవ వీరుడు, అణగారిన వర్గాల కోసం మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి సందర్భంగా హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం విగ్రహ కన్వీనర్ చిర్ర సుమన్ గౌడ్ మాట్లాడుతూ, వరంగల్ ప్రాంతానికి చెందిన పాపన్న సాధారణ గౌడ కుటుంబంలో జన్మించి, 18వ శతాబ్దంలోనే అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన మహా వీరుడని పేర్కొన్నారు. "కల్లు గీస్తే ఏమొస్తది, కొడితే గోల్కొండ కోటను కొట్టాలి" అనే నినాదంతో వివిధ వర్గాలను ఏకం చేసి మొగల్ పాలనపై యుద్ధం చేసిన యోధుడని తెలిపారు. బీసీ యువత పాపన్న ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో అధిక జనాభా కలిగిన బీసీలకు ముఖ్యమంత్రి పదవి లభించినప్పుడే పాపన్నకు నిజమైన నివాళి అవుతుందని అన్నారు. పాపన్న చూపిన మార్గంలో సాగుతూ రాజ్యాధికారం సాధించాలంటే విభేదాలకు తావివ్వకుండా ఏకతాటిపై నిలవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పోరాడితేనే రాష్ట్రంలోనే కాక దేశ స్థాయిలోనూ బహుజన రాజ్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మనోహర్ గౌడ్, రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, వంశీ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## "వీర హనుమాన్ విజయ శోభాయాత్ర"

**పరకాల, ఏప్రిల్ 02,(ప్రజా జ్యోతి):**

విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ జన్మదినోత్సవం (చైత్ర పౌర్ణమి) పురస్కరించుకుని గురువారం రోజున పరకాల పట్టణంలో "శ్రీ వీర హనుమాన్ విజయ శోభాయాత్ర" అత్యంత వైభవంగా న నిర్వహించారు. హిందూ సమాజంలో చైతన్యాన్ని నింపడానికి, మన సంస్కృతి మరియు శౌర్యాన్ని చాటిచెప్పడానికి ప్రతి ఏటా ఈ శోభాయాత్రను నిర్వహిస్తున్నట్లు వీహెచ్‌పీ పట్టణ అధ్యక్షుడు పల్నాటి సతీష్ , జిల్లా సహ కార్యదర్శి గండ్ర శ్రీనివాస్ రెడ్డి ఇతర ప్రతినిధులు తెలిపారు. ఈ యాత్రలో భాగంగా భారీ హనుమాన్ విగ్రహాలు, ప్రత్యేకంగా అలంకరించిన రథాలు, ద్విచక్ర వాహనాలు,భజన బృందాలు మరియు కాషాయ జెండాలతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పట్టణ వ్యాపార, కుల సంఘాల పెద్దలు, రాజకీయ నాయకులు,కార్యకర్తలు, ప్రముఖులు,భక్తులు, మాల ధారణ భక్తులు, హిందూ ధర్మ ప్రచారకులు, వి హెచ్ పి , భజరంగ్ దళ్ కార్యకర్తలు మరియు సామాజిక వేత్తలు పాల్గొన్నారు

# 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'

**22 వార్డులలో ఘనంగా నిర్వహణ**

**ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్, కమిషనర్ అంజయ్య**



మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్



16వ వార్డులో

**పరకాల, ఏప్రిల్ 02,(ప్రజా జ్యోతి):**

పరకాల పట్టణంలోని 22వ వార్డులలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, కమిషనర్ అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి అర్హుడికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


14వ వార్డులో



4వ వార్డులో


5వ వార్డులో


10వ వార్డులో